# గుయచ్రీ



—'ఘనరా'

నాగరాజు కథ ప్రారంభించాడు.

"అనగా అనగా అనగా ఒక పల్లెటూరు ..."

నారాయణ అడ్డు తగిలాడు. "ఒరే. నాగరాజూ!" అన్నాడు. చాలా కోపంగా చూసిన పిమ్మట — "ఆదిలో హంస పాదు అంటే ఇదే" అని కొరకొర చూశాడు నాగరాజు.

"ఇదే అయితే అయింది గాక! నువ్వు చేసింది హంసపాదే" అన్నాడు మళ్ళీ నారాయణ.

"హంసపాదూ లేదు, చిక్కుడుపాదూ లేదు. అసలు పాదేమిటో చెప్పి చావండి" అన్నాడు సుబ్బారావు.

"చెప్పి చావక్కర్లేదు. చెప్పండి చాలు" అన్నాడు చలపతి.

నాగరాజును పలకరించిన నారాయణ అప్పుడు ఇలా వివరించి చెప్పాడు పాదేమిటో:

"అసలు మనం పెద్ద గొలుసు కథ రాద్దా మనుకున్నాము. అసలు అంతవరకే అనుకున్నాము. కాని, ఇలా కథ మొదలు పెట్టేయడంతో అర్థమేమిటి? అసలు కథ ఎలా ప్రారంభించాలి? ఎలా ఉపసంహరించాలి? అసలు ఏయే గ్రౌండ్సు మీద

కథను పఠించాలి? — అని మనం ప్రశ్నించుకున్నామా? లేదు. అసలు కథేమిటో తెలియకుండా, అసలు అదేమిటో నిర్ణయించకుండా, అసలు..."

అంటుండగానే అవాంతరంగా అడ్డు తగిలాడు సుబ్బారావు. "అసలు సంగతి అలా ఉంచండయ్యా. పక్షి సంగతేం చెప్తారు?"

"ఏ పక్షి సంగతి అడిగేవ్? మా నాన్న చేసే పక్షి వ్యాపారం బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు. ఎక్స్‌ప్రెస్ బండిలాగా ఎగిరిపోతున్న మన వాడి వ్యాఖ్యానానికి అడ్డుకట్ట వేశ్చావే కదరా!" అన్నాడు ఉపపతి.

"నీ బుద్ధి మాత్రం యాదికి పోయిందిరా, యాదగిరి నువ్వా! ఆ ఎక్స్‌ప్రెస్సు బండిలో మీ అయ్య ఏరు సెనక్కాయలు అమ్ముకు బతికిన్నాడమ్మ? గది గట్లానే అంటుంటేని మస్తుగుంది." అప్పుడు యాదగిరి మాట్లాడ్డం, సేద్యం సమయం సాగరాజకి. నారాయణ తప్పున తినలేదు. తమా మాట్లాడ మానాడు యాదగిరి.

"ఏ బంతన్నావూ? పల్లీ రాలి గొట్టి గల్లు. ఏ సెనక్కాయ అమ్ముకుంటే ఏటి, ఏ బఠానీలు అమ్ముకుంటే ఏటి? అంతా ఒకటే. ఆ మాటకొస్తే మన్ను తెంపింగు కాడ బఠానీలు కొట్టేట్టుండి ఏమంటావు? నీ బాబు కాదా అంటావ. ఏటంటావు, నా మాట లైటంటావా, కాదంటావా?"

"స్టాప్ — స్టాప్ — ఫుల్‌స్టాప్!"

మన్నించాలి. ఈ కథకుల్ని మనసారా మన్నించాలి. ఈ స్టాప్ స్టాప్ ఫుల్‌స్టాప్‌లని అరిచిన వ్యక్తి ఎవరో కాదు — అప్పుడే అనుగు పెట్టిన గురుశ్రీ. ఈ గురుశ్రీ గారు గొప్ప రచయిత. ఆయన గొప్ప రచనొకటి ఒక గొప్ప పత్రికలో గొప్ప ధారావాహికంగా ప్రచురింపబడుతూ ఉండటం చేసి ఆయన గౌరవనీయుడుగా పేర్గాంచ తగినవాడు. ఆయనే ఈ నలుగురు జూనియర్ లేఖకు గురుశ్రీ. ఈ నలుగురు యువకశ్రీలు ప్రాయబోయే గొలుసు కథను పర్యవేక్షించి ముగింపులో, నీతివాక్యాలు గూడా ప్రాయడమనే బృహత్తర కార్యభారం తన భుజస్కంధాలమీద వేసుకున్న ఏకైక పరోపకారి పాపన్న. (వారి నామధేయం పాపన్న లెండి. కాని, లోకానికి నిగూఢంగా ఉంటూ వస్తు సత్యాలను వెలువరిస్తున్న ఆలోచనతో గురుశ్రీగా నామాంతరం అవసరపడింది.)

ఆయనొక్క పాపన్నగారు అంటే ఈ పైవాళ్ళూ గురుశ్రీ స్టాప్ — స్టాప్ — ఫుల్‌స్టాప్ అని అరిచారు.

తరువాతి కథ రెండవ అధ్యాయంలో చదవండి.

## రెండవ అధ్యాయం

"నాయనలారా! నా శిష్యులారా! నే చెప్పబోవు వాక్యమ్ములను సావధాన చిత్తులై, అప్రమత్తులై ఆలించండి."

"అహో, గురువరేణ్యా! మీ ఆనతి మీరక త్రుటిలనే ఆలించెదము, ఆలించి తరించెదము."

"అదేమిటి, శిష్య పరమాణువుల్లారా! ఆలించెదమనుచుంటిరి. ఆలించెదమనగా నేమి, అదెట్లు వచ్చెను?"

"గురూత్తమా! ఆలించెదమనగా ఆలించెదమని అర్థము. ఆంగ్లభాషా సంప్రదాయమును 'ఆ' నిశ్శబ్దమైనది."

"ఓహో, బాగు బాగు! ప్రయోజకులు కాగలరు. ఇక వినుడు. కొండొక కాలమందు ఒకానొక గ్రామంబునకు దాపునంగల శ్మశాన ప్రదేశమం దొకచో జంబుకేశ్వరుండను పేరువడసిన జంబుకరాజ మొందు కలదు ..."

"అయ్యా, గురువుగారూ, తమరు గ్రాంథిక భాష వింటూ ఉంటే ఏదో వికారం లాంటిది కలిగినట్టుగా ఉంది. ఒకానొక శ్మశానంలో ఒకానొక నక్క కలదు — అని చెప్పడం వలన ఏదైనా ప్రమాదం ఉన్నదంటారా?"

"ఆఁ అదే సంగతి. ప్రతి కాబోయే రచయితా ప్రప్రథమంగా గుర్తించవలసిన ప్రాథమిక సత్యమిది. చదువరులకు వికారం కలిగించని విస్పష్టమైన శైలిని అలవరుచుకోవాలి. అప్పుడే తాను చెప్పదలుచుకున్న కథ, లేదా విషయం సుబోధకమౌతుంది."

"ఓహోహో! ఏం సెలవిచ్చారండి, గురువుగారూ! కాని, చిన్న సందేహం లేశం. అట్లే గ్రాంథిక రచన అట్లు అనవసర మనియా తమ అభిమతం?"

"గ్రాంథిక యుగం గడిచిపోయింది. ఆ వైభవం అంతరించిపోయింది. సాగుతున్న, సాగిపోతున్న నిరంతర కాలవాహినిలో ఏ నాటి ప్రాభవం ఆ నాటిదే. క్షణక్షణము, అనుక్షణము మారే ఈ చిత్ర విచిత్ర జగత్తులో నిత్యమై, సత్యమై, ప్రమాణమై నిలిచే భాష ఏదీ లేదు. రాయలనాటి కళా వైభవము సాహిత్య సౌరభము నేడు లేవు, మరో, నాటికి నాటి అవశేషమైనా మిగిలిఉండదు. ఒకనాటి నాగరికము — ఆ నాటి రాజధర్మము, ఒకనాటి సాంఘిక ధర్మము— ఆ నాటి స్వధర్మము, ఒకనాటి దేవభాష— ఆ నాటి వైనప్రుగ్గి ఒకేలా నేటికీ, మరో నాటికీ నిలిచేవి కావు. సృష్టి ఒక నిత్య చైతన్య ప్రవంతి! పరిణామము సర్వత్రా అనివార్యము! ఇప్పుడు సాగుతున్నది నిక్కాలయుగమో, రాతియుగమో కాదు; యంత్ర యుగము, యాంత్రిక జీవనము. నేడు మానవుడు అన్నింటా సౌలభ్యాన్నే వాంఛిస్తున్నాడు. సుఖమయ జీవనమే జీవితాదర్శమని భావిస్తున్నాడు. కంఫర్టబుల్ లివింగ్ ఈజ్ ది ప్రెజెంట్ ఐడియల్ ఆఫ్ మాన్! హి వాంట్స్ కన్వీనియన్స్ ఇన్ ఆల్ ఏస్పెక్ట్స్ ఆఫ్ లైఫ్! అందుచేత ఇందాక నే చెప్పిన స్పష్టత అనేది నేడు ఆదరింపబడుతున్న ఒక సాహిత్య సౌలభ్యం! సో ఉయ్ మస్ట్ అట్మాక్స్ ఐట్ క్లారిటీ ఇన్ లిటరేచర్ —

"ఆ తరవాత విషయం భాషా సౌందర్యం —

"స్పష్టంగా ఉండటమే కాదు, రచన సుందరంగా సాగాలి. నేటి జీవితానికి 'వేగము — సులభము' అనేది వెన్నెముక వంటి సూత్రము. అలాగే ఈ నాడు భావంలోనూ, భాషలోను 'రమ్యత — రసజ్ఞత' అనేది ఒక ముఖ్యమైన సిద్ధాంతము. మచ్చుకు ఈ నాటి కొన్ని రచనా రీతుల నవధరించండి. మొదట —

అరటిపండు వలిచి చేతి కిస్తారనే మంటారే అలాంటి పద్ధతిలో సాగిన రచన. 'సీతయ్య తన చొక్కా జేబులు తడివాడు. తడిమి చూసుకున్నాడు. సరిగ్గా సోయి మిగిలిపోయిన చుట్టొకటి చేతికి తగిలింది. బయటికి తీశాడు. ఆ చుట్టను చుట్టలాగే సరిగ్గా చుట్టుకున్నాడు. ఆ పైన దాని కొస కొరికి, తుబుక్కున ఊసి నోట్లో పెట్టుకున్నాడు. కాని, అగ్గి పెట్టె లేదు. వెలిగించుకోలేదు.' ఇక రెండవ రకం. వర్ణనాత్మకం —

'చల్లగా వీస్తున్న పిల్లగాలులు, ఆ పిల్లగాలికి రేగుతున్న చెలి ముంగురులు, ఆ చెలి ముంగురుల వంటి సిరాల అలలు, ఆ అలలు ఒడ్డుకు తరుముతున్న తెలి నురగలు, ఆ నురగలు తీస్తున్న స్త్రీ సరుగులు — తిలకించి పులకించి పోయాడు త్రినాథరావ్! చెలి — అల — కల — ఈ మూటింటినీ సత్యం — శివం — సుందరంతో పోల్చుకున్నాడు. కాని, సత్యంలోని అనిత్యం, శివంలోని భయంకరత్వం, సుందరంలోని విషాదం అతనికి అవగాహన కాలేదు'. — ఇలా."

"ఆహా! ఓహోహో! ఏం సెలవిచ్చారు గురుదేవులు!"

"ఏం, సెలవిస్తే వెళ్ళిపోదామనా, పుస్తకాలు సర్దుతున్నారు?"

"అమ్మమ్మా! ఎంత మాట! సెలవంటే ఆ సెలవు కాదు. తమరు ఉదహరించిన సెలవు! ద ఎక్స్‌ప్రెషన్ వుప్పిత్ మోస్ట్ మార్వెలస్!"

"థాంక్స్! అయితే, ఇంకా సెలవిస్తాను, వినండి."

"మూడో అధ్యాయంలో వింటాం, గురువుగారూ."

"అయితే, ఇంక సెలవు."

## మూడవ అధ్యాయం

"డియర్ స్టూడెంట్స్! ప్రస్తుత కాల రచనా రీతుల నవలోకిస్తూ రెండవ అధ్యాయాన్ని ముగించాం. ఇప్పుడు నవ్య కవితా రీతులు చూద్దాం."

"అలాగే. కాని, ఆటవెలదికి ఛందస్సేమిటండీ, మాస్టారూ?"

"సూర్య ఇంద్రులు సురరాజు లిద్దరు...
హంస పంచకంబు ఆటవెలది."

"హంసపంచకం అంటే ...ఓహో, అయిదు హంసలు కదండీ?"

"డోన్ట్ బి సిల్లీ, జెంటిల్‌మెన్. అప్రస్తుత ప్రసంగా న్నిక ఆపివేద్దాం. మీరు కాబోయే రచయితలు. మహా రచయితలు కావడానికి ప్రయత్నించండి. ఇప్పుడు నవ్యకవిత. దీనికికూడా లయ, రమ్యత అవసరం. ఛందస్సుతో మాత్రం పనిలేదు. స్వేచ్ఛావిహారి. బంధనాలు లేవు. కాని, కొన్ని సూక్ష్మ పద్ధతు లున్నాయి. ఆ పద్ధతులన్నీ విస్మరించి చెప్పడం కంటె, వినిపించడం మంచి దనుకుంటాను. అవసర మనుకుంటే వ్రాసుకోండి. చూడండి—

'భగవాన్! ఇంత అందమైన అరుణ
కిరణాన్ని మా కోసం సృజించావా?!
ఇంత సుందరమైన సంధ్యారాగాన్ని
మా కోసమే వెలయించావా?
నిశ్శబ్ద నిబిడాంధకార నిరాశా నిశీథిలో
చుక్కలపూలు పూయించి, ఆశా
జ్యోతులు వెలిగించావా!

---

**ఆకర్షణ**

మన అందరి భావాలు ఒకటిగానే ఉంటాయి. కానీ, ఆడవారి ఉత్తరాలలో ఆకర్షణ ఉంటుంది... హృదయం ఉంటుంది. అది లేని మగవారు వాటికోసం తహతహలాడుతుంటారు.

—ఎల్టన్

---

కాని—
చలితో ఆకలితో,
చీకటిలో వాకిటిలో
అజ్ఞానంలో ఆవేదనలో
అలమటించు జీవికి—పాపం, ఆ
శ్రమజీవికి
తోడెవ్వరు, దిక్కెవ్వరు, వెలు
గెవ్వరు—నువ్వేనా?''
ఈ ధోరణిలో సాగుతుంది నవ్యకవిత.''

''ఆహాహా! ఏం బాగుందండి, మాస్టారూ!''

''ఏం బాగుంది?''

''ఏం బాగుంటే ఏంగానండి. ఓహోహో, ఏం బాగుందండి!''

''బహుశః నేను చదివిన రీతి బాగుం దనుకుంటాను.''

''ఆఁ కరెక్ట్. కరెక్ట్. బ్రహ్మాండంగా ఉందనుకోండి.''

''బ్రహ్మాండంగా ఉందని అనుకోవడం సరిపోదు. ఏ విధంగా బాగుందో, ఎందుకు బాగులేదో చక్కగా వ్యక్తీకరించగల ప్రజ్ఞను కలిగి ఉండాలి మీరు. అప్పుడే మీరు సామాన్యులుగా కాక, రసజ్ఞులుగా గుర్తింపబడతారు. రసజ్ఞత లేకుంటే రచనలు సాగించటం మాటలా!''

''కానండి. మీరు చెప్పినట్లే కలిగి ఉంటాం.''

''ఏమిటి?''

''ప్రజ్ఞ. రసజ్ఞత.''

''వెరీ గుడ్. అయితే, చెప్పండి. ఇప్పుడు నే చెప్పిన కవితకు శీర్షిక ఏది తగి ఉంటుందో చెప్పండి.''

''నవ్యకవిత అన్న శీర్షిక అపూర్వంగా ఉంటుంది, సార్.''

''నో నో. సీస పద్యానికి సీసపద్యము అని తిరిగి నామకరణం చేయనక్కర లేదు కదా! సీస పద్యంలో వివరించబడిన విషయానికి పేరు పెట్టాలి. అదే శీర్షిక అంటే.''

''ఓహో! అయితే, అదేదో మీరే పెట్టండి.''

''సరే. 'శ్రమజీవి' అని నేను పేరు పెడుతున్నాను. భగవంతుని సృష్టిలోని ప్రతి వస్తువు మీద మానవునికి సర్వాధి కారం ఉంది. అందమైన అరుణకిరణం, సుందరమైన సంధ్యారాగం, కటికచీకటిని పారద్రోలే చుక్కల వెలుగు—వీటన్నిటి మీద మనిషికి హక్కు ఉంది. కాని, వీటన్నిటిని చూస్తూ ఆనందానుభూతు లను నెమరు వేసే తీరికా, ఓపికా ప్రస్తుత వ్యవస్థలో ఒక శ్రమ జీవికి లేవు. అతని జీవితం ఆకలితో, వేదనతో హాయికి దూరంగా ఉంది. అతన్ని గురించి అటు దైవానికీ, ఇటు మానవాళికీ గుర్తు చేయడమే నే చెప్పిన కవితలోని అంశం. ఇక కనిపించని, బదులు చెప్పని ఆ దైవం సంగతి అలా ఉంచి నీతో, నాతో నిత్యము జీవితాన్ని పంచుకుంటున్న సోదర మానవుడిలో ఈ శ్రమజీవిపై కించిత్తు సానుభూతిని కలిగించే అతి చిన్న ప్రయత్నమే ఇందులోని పరమార్థం!''

''ఇంతకీ శ్రమజీవంటే ఎవరండి?''

''ఎవరికి ఎండవానలు గురించి క్షుణ్ణంగా తెలుసునో, ఎవరికి తిండి గుడ్డల అవసరం బాగా అర్థమౌతుందో, ఎవరికి రక్తాన్ని చెమటగా మార్చే విద్య తెలుసునో ఆ మనిషి! నా కున్నది రెండే చేతులు—కూలిచేతులు. నా కున్నది ఒకటే పండగరోజు—అదే పని దొరికిన రోజు. నా పండగ కెన్నో భోగిలు—అవి నేను పస్తులున్న రోజులు అనుకుంటూ బ్రతు కును బ్రతుకులాగా స్వీకరించే బడాయి లేని అమాయకపు మనిషి! నూరేళ్ళ జీవితానికి వెయ్యేళ్ళ సంపాదన అక్కర లేదనుకునే అతి మామూలు మనిషి! కష్టాన్ని సుఖంగా మార్చుకోవడం తప్ప రూపాయల్ని సౌఖ్యాలుగా మార్చుకోగల తెలివిలేని మనిషి.''

''మీరు మరీవిడ్డూరం, మాస్టారూ. అలాంటి మనిషి ఎక్కడున్నాడండి లోకంలో?''

''చెప్పానుగా — చీకటిలో, కలవారి వాకిటిలో చలితో, ఆకలితో, అజ్ఞానంతో, ఆవేదనతో అలమటిస్తూ ఉన్నాడని?''

''మా కెప్పుడూ కనబడలేదు లెండి!''

''కాను. లోకంలో అధిక సంఖ్యాకులు అట్లాంటి వారే అయినా, మీలాంటి వారికి కనబడటం లేదు. కనకనే బాధతో ఇలాంటి కవితలు వ్రాయవలసిన ఆవశ్యకత ఏర్పడింది.''

''అయినా, కనబడినా ఎవరేం చేయగలరు— చెప్పండి?''

''ఏమీ చేయకపోయినా కనీసపు మానవతను కలిగి ఉండండి. అప్పుడు వాళ్ళపై మీ కనికరం వృథా పోదు.''

''అయితే మాత్రం? రోజూ వచ్చే బిచ్చగాడికి రోజూ ధర్మం చేస్తారేమి టండి, మీ పిచ్చిగాని!''

''నాకు పిచ్చి కాదు; బాధ. బిచ్చ గాడుగా ఈ లోకంలో తిరుగుతున్న మనిషి కోసం బాధ! ఆ మనిషిని అలా దిగజార్చిన సాటి మనిషి కాఠిన్యం చూసి-బాధ!''

''అబ్బో, తెలిసిపోయిందిరోయ్! మాస్టారు సోషలిస్టు. సోషలిజమ్ రావాల అనే వారి వర్గం!''

''కాదు. ఏ ఇజమూ తెలియని మనిషిని నేను. నా కోసం, నా సాటి మనిషి కోసం ఆలోచించే తపన నాది. పార్టీలను, ప్రభుత్వాలను మార్చే ప్రయత్నం నాకు చేతకాదు. నన్ను నేను శాంతిమార్గాన నడిపించుకోవడమే నా జీవిత లక్ష్యం! ఆ లక్ష్యం వైపు అందరూ నడిస్తే. . . అని నిరంతరం ఆలోచిస్తుంటాను నేను. మంచి, మమత, మానవత అనేవి ఉండగా వంచన, హింస, దానవత్వం వేపు ఎందుకు నడుస్తున్నాడు మనిషి? అధికారం,అహంకారం, మారణహోమం— ఇవి అవసరమా మనిషికి? తన కెప్పుడూ మంచి జరగాలని తపించే మనిషి ఎదుటి వానికి వంచన తలపెడతా డెందుకు? తన కన్ని సౌఖ్యాలూ కలగాలని వాంఛించే వ్యక్తి తన వారి కనీసపు సౌఖ్యాలను హరిస్తాడెందుకు?''

''మాస్టారూ, ఇప్పుడు మీరు చెప్తుతున్నది నవ్య కవితేనా లేక మీ సొంత కతేమన్నానా?''


''ఓ అయామ్ సారీ! నవ్యకవితకు మరో ఉదాహరణ. . .''

''మరో ఉదాహరణెందుకు లెండి, మాస్టారూ! అసలు మీ మాటలే మాకు ముత్యాల మూటలు, రతనాల బాటలు, సినిమా పాటలు. దయచేసి ఇంతటితో మూడో అధ్యాయానికి మంగళం పాడేద్దాం! అన్నట్టు, మాస్టారూ, మీ కేదో సినిమా ఛాన్స్ దొరికిందట? విన్నాం.''

''నిజమే. కాని, నటించడానికి కాదు; పాటలు, మాటలు వ్రాయడానికి. నాయుడు కంబైన్స్ బానర్ మీద నా మిత్రు డొకడు సినిమా తీస్తున్నాడు. ఆ తీయబోయే సినిమాకి నన్నే రచన చేయమని కోరాడు. అంతే! కాని, సినిమా ప్రపంచమంటే నా కో భయం. అంగీక రించలేదు.''

''అరరె! ఎంత పని చేశారు, గురూజీ! హాయిగా ఆచార్య ఆత్రేయ లాగా మా ఆచార్యదేవులు సినీ లోకంలో మనీపర్స్‌లా ప్రకాశిస్తారని ఆశించాం! కాని, ఏం చేస్తాం! అదృష్టం అందరినీ వరించదు. పోనీ, మా నలుగురుకీ ఏదైనా ఛాన్స్ ఇప్పించండి, సార్! విలన్, హీరో, సైడ్ హీరో వగైరా, వగైరా! ఏ పాత్రలయినా సరే ఛాలెంజీ! మేము కాలేజీ నాటకాల్లో. . .''

''ఇట్స్ ఆల్ రైట్! లెటజ్ మీట్ ఎగైన్!''



( హైదరాబాదు

# నాలుగవ అధ్యాయం

''గుడ్‌మార్నింగ్, గురూజీ!''

''బట్, ఇట్ [illegible]

మార్నింగ్, బాయ్స్!"

"వాట్! బాడ్ మార్నింగా? ఎవరికి, సార్?"

"ఒక అభాగ్యురాలికి."

పాఠకమహాశయా! ఈ నాలుగో అధ్యాయంలో గురుశ్రీ చాలా విచారగ్రస్తుడై ఉన్న సంగతి చాలా యథార్థం! ఆ దీనావస్థను సాటి చెబుతూ ఆతని దుశ్శాలువా సహితం దుఃఖిస్తూందా అన్న రీతిలో ముడతలు పడి సొగులా, కుప్పలా కూలి ఉంది అతగాడి చేతుల్లో.

"అసలేం జరిగింది, గురూగారూ?"

"నే నిలా బయలుదేరి వస్తున్నాను. నా కోసం మీరు ఎదురు చూస్తుంటారని వడివడిగా నడుచుకుంటూనే వస్తున్నాను. దారిలో ఆడా మగా ఎంతోమంది కలిసి చూస్తున్నారు."

"ఏమిటని?"

"ఓ ఆడమనిషెవరో చచ్చి పడి ఉంది. ఆ శవాన్ని..."

"అయ్యో, పాపం! అయినా, మాస్టారూ, అనేకులు ఆడవాళ్ళు చస్తూనే ఉంటారు. ఆ మాట కొస్తే మగవాళ్ళు కూడా చస్తూనే ఉంటారు. అలాగ చస్తూనే ఉంటారు, ఇలా పుడుతూనే ఉంటారు. . ."

"పరిహాసం కాదు, నాయనా! ఆ అమాయకురాలి మరణం సహజం కాదు. ఎవరో రేప్ చేసి చంపేశారు."

"అరరె! ఎవరో రేప్ చేసింది కాక చంపేసికూడా పోయారన్న మాట. రాక్షసులు!"

"ఔను. ఈ రాక్షసులనే వాళ్ళకి కూడా మానవరూపం ఎందుకు కలిగిందో ఆ భగవానుడికే తెలియాలి. ముక్కు పచ్చ లారని అమ్మాయి. కన్నెరి కలలు గనే వయస్సు. వయసుకు తగ్గ ఒంపు సొంపులు. మంచి లావణ్యవతనే చెప్పాలి. కాని, ఏం లాభం! దారుణంగా హత్య చేయబడింది."

"అయ్యయ్యో!" అంటూ యువక స్త్రీలు ముక్కుల మీద వేళ్ళు వేసుకున్నాయి. గురుశ్రీ వర్ణించి చెప్పిన వయసు గల సొగసుకత్తె వాళ్ళ కళ్ళ ముందు నిలిచి నట్టయింది. నిజానికి ఏ ముదుసలో మట్టిశాలయితే ముంచుకు పోయిందేమీ లేదు. కాని, ఇలాంటి అందాలరాశి, సుగుణాల బాల పైన చెప్పిన విధంగా అయినందుకు పాపం, వీళ్ళ గుండెలు చెమర్చాయి.

"నిద్రించినట్టు కనుపిస్తున్న ఆమె మొహంలో ఎంతటి దైన్యం! రాబోయే జీవిత భాగస్వామికై తలపోసే తీయని అనుభూతుల కదలిక లేమీ లేవు.. రాబోతున్న పైశాచిక ప్రయత్నానికి బలి కాకూడదనే పెనుగులాట, బలహీనసనే

## జన్మాంతర సంస్కారం

మరొక మంచి జన్మపై ఆశ లేనివారు ఈ జన్మలో మృతప్రాయులై జీవిస్తుంటారు.

— గిరి

ముగ్ధ ఎంతటి భయంకరమ్మైన క్షణాలను భరించిందో ఆ బేల! ఆ దుర్విధి నంతా ఆ మొహంలోనే చూడగలిగాను నేను."

"ఇంతకూ ఎవరి తాలూకండీ ఆ అమ్మాయి?"

"ఎవరి తాలూకో? కాని. . . ఆమె నెక్కడో చూచినట్టు, ఎంతో కాలంగా పరిచయమున్నట్టు భావన కలుగుతూంది."

"పాపం! పోనీలెండి, మాస్టారూ, బాధపడకండి. ఇలాంటివెన్నెన్నో జరుగుతూ ఉంటూంటాయి. మనం చూస్తూ సహిస్తూనే ఉండాలి తప్ప ఎవరు చేయ గలిగిందీ ఏమీ లేదు."

"నా పని అలాగే అయింది, ఫ్రెండ్స్! కట్టుకున్న చీరె, రవికా చినిగి తునాతునకలై పోగా, నగ్నంగా ఉన్న దా శవం. మొహంమీద, మర్మావయవాల పైన గాయాలు, రక్తపుధారల చారలు!! హృదయం ద్రవించి పోయింది, బాబూ. ఈ దుశ్శాలువతో ఆ బిడ్డను కప్పాలని ప్రయత్నించాను. ఊహూఁ నేను పిచ్చివాణ్ణట బయటికి గెంటారు."

లుంగ పెట్టి తెచ్చిన దుశ్శాలువను వాళ్ళకి చూపాడు గురుశ్రీ.

ముప్పయి ఏళ్ళయినా నిండని ఈ యువ వృద్ధునికి, ఆ శవానికీ అవ్యాజమ్మైన ఈ వాత్సల్యానుబంధ మేమిటో అంతు పట్టలేదు ఈ నలుగురికి. "అయ్యయ్యో! మీ కవితా సన్మానాలకు గుర్తుగా, మీ సాహిత్య సేవకు నిదర్శనంగా, మీ ప్రతిభా విశేషాలకు ప్రతీకగా బహూకరించబడిన ఈ దుశ్శాలువా కెంతటి దుర్దశ తప్పింది" అని విచారించాడు నాగిరాజా.

"లేకపోతే ఏమిటండి? మీ భుజ కీర్తిని చాటి చెప్పేలా ఆ యొక్క భుజ స్కంధాల పైన ఠీవిగా నిలిచే ఈ యొక్క దుశ్శాలువారాజమును అన్నరాలో ఒక అభాగ్యశవానికి దానం చేస్తా నంటారా?" అన్నాడు నారాయణ.

"దానం చేయడం కాదురా, నీ తలకాయ. మన గురువుగారు ఆ శవం పైన ఈ శాలువాను ఇలా కప్పుదా మనుకున్నారు. కాని, అలా చేస్తే ఈ పాటికి శ్రీవారు పోలీసు కార్యాలయంలో ఉండేవారు" అని సుబ్బారావు వివరించి చెప్పగా—

"అప్పుడిక మనమందరము ట్యూషన్ లేక మన గురువుగారి కోసం అల్లాడి పొయ్యేవాళ్ళం! స్పెషల్ తెలుగులో డెఫినిట్‌గా తప్పేవాళ్ళం! కనీసం కథలెలా వ్రాయాలో తెలుసుకోలేక పోయేవాళ్ళం! మనం వ్రాయబోయే గొలుసు కథకు ముగింపు లేక చచ్చే వాళ్ళం!" అంటూ చలపతి భవితవ్యాన్ని గురించి చెప్పి ముగించాడు. చివరికి "ఏజ్ ఇట్ ఈజ్ ఎ వెరి బాడ్ మార్నింగ్ టు ఎ హెల్ప్‌లెస్ గర్ల్ అండ్ ఏస్ అన్‌హాపీ డే టు అవర్ గురూజీ ఉయ్ టేక్ లీవ్ నౌ" అంటూ సెలవు ప్రకటించారు. దీనికి తెనుగుసేత: ఒక నిస్సహాయ బాలిక కిది శుభోదయం కాకపోవుట చేతను, మా గురువు గారి కిది చాలా దుర్దిన మగుట వల్లను మే మిప్పుడు సెలవు తీసుకుంటున్నాం!"

# తరువాతి అధ్యాయం

ప్రియపదపరీ! అప్పుడప్పుడు నేను నా పాత్రల వెనక ఎక్కి ఉంటున్నానని కోపగించవద్దు. ఇదే నేను కథలోకి వచ్చేశాను. అయినా, నే నేం చీకటి వ్యాపారిని కానుకదా నీడలు చూసి భయ పడేందుకు? ధైర్యంగా ముందుకు వస్తున్నాను.

ఆ రోజు ఆ అభాగ్యురాలి శవం పోలీసుల వాత పడి కన్నవాళ్ళ కళ్ళబడింది. గుండె లాగిపోయాయి. బహుశః గుండె లవిసిపోయాయి. కార్చిన కన్నీళ్ళు, అణుచుకోలేని ఆవేదనలు అన్నీ ఇన్నీ కావు. తిట్లు, శాపాలు, శాపనార్థాలు నానా రకాలు. అయినా, అవన్నీ ముగిశాయి. కాని, మహాశయా, అప్పుడే ప్రారంభమ్మైంది కేసు.

అస లేమిటీ దారుణం?

అస లేం జరిగింది, ఎలా జరిగింది?

సోధన ప్రారంభమ్మైంది.

పరిశోధన ముగిసింది.

చివరి కిలా పరిణమించింది.

ఆ శవం పేరు సుజాత. మంచి జాతకం అని అందరూ అంటూండే వారు. అమ్మాయి చాలా గారాబంగా పెరిగి అందగత్తెగా ఎదిగింది. చాలా మంచిది గానే చలామణి అయిన దాఖలాలు అనేకం!

ఎట్టకేలకు ఆ చిన్నారి కాలేజీ జీవిత ప్రాంగణంలోకి నెట్టివేయబడింది. పాపం, వాళ్ళమ్మగారు వద్దంటూనే ఉండేవారు పెద్ద చదువు. కాని, నాన్నగారే సినిమాలో తండ్రి హత్య చేసిన కారెక్టర్ ఎక్కడో లాగా పట్టుబట్టి చదివిస్తున్నారు. కాలేజీలో తెలుగు అధ్యాపకు లయిన శ్రీ పాపన్నగారు కూడా ఆమెను ఎంతో ఇదిగా చూసుకునే వారు. సుజాతకూడా పాపన్నగారిని తన స్వంత అన్నగారులానే భావించేది. తెలియనివన్నీ అడిగి తెలుసుకునేది. అవసరమ్మైతే ఆయన ఇంటికి వెళ్ళి మరీ చెప్పించుకునేది.

సదరు పాపన్నగారు బ్రహ్మచారి. కారణాంతరాలు అనేకం ఉండటంతో ఆయన బ్రహ్మచర్యాన్ని గూర్చి ముచ్చటించ వలసిన పని లేదు. ఏమైనప్పటికి బ్రహ్మచారి పాపన్న సాధువు. చక్కని మనిషి! అన్నింటినీ మించి ఒక కవిగా, మంచి రచయితగా కూడా పేరున్న వాడు. అతనికి 'గురుశ్రీ' అనే కలంపేరు కలదు.

అట్లాంటి పాపన్నగారు ఇట్లాంటి దారుణానికి ఒడి కట్టాడా! అతను మనిషా, రాక్షసుడా?

నిజానికి సుజాత తండ్రి తక్కువ వాడేం కాదు. డబ్బున్న వాడు. లోకాన్నంతా ఒక్కసారిగా కొనుగోలు చేయగల మహత్తరశక్తి ఏ రెండక్షరాలలో ఇమిడి ఉన్నదో, ఆ ధనం అనబడే అనన్య సామాన్యమ్మైన వస్తువు అతని దగ్గర ఎంతైనా ఉంది. దానికి తగినంత కోపం ఉంది. చేతిలో తుపాకీ ఉన్నట్టయితే ఎంతమందినైనా క్షుద్రంగా కాల్చి చంపగలడు. అటువంటి మనిషి రాక్షసత్వాన్ని సహిస్తాడా? ఈ రాక్షసాధముణ్ణి బ్రతక నిస్తాడా?

## విలోమం

ఎక్కువ చదివిన కొలదీ మన కున్న జ్ఞానం ఎంత కొంచెమో తెలుస్తుంది. సంపదలు పెరిగిన కొలదీ అను భవించేది ఎంత స్వల్పమో తెలుస్తుంది.

—జి. యోండ్

కాని, తుపాకీ అనేది అప్పుడు చేతిలో లేకపోయింది. ఎల్లప్పుడూ అది పోలీసుల చేతుల్లో ఉండటం వలన ఏం ప్రయోజనమో చస్తే అర్థం కాలేదాయనకు.

పోనీ, పోలీసులైనా గురుశ్రీని కాల్చి చంపారా?

కాల్చి చంపలేదు.

మరెవ్వరైనాకూడా రాళ్ళతో కొట్టి హింసించారా?

ఎవరూ వేలితోనూ కొట్టి హింసించ లేదు.

అయితే, ఏం జరిగింది?

అదే వివరిస్తాను.

నాలుగో అధ్యాయంలో అలా చెప్పబడిన సన్నుండి గురుశ్రీ సెలవు తీసుకుని ఇంటికి చేరుకున్నాడో లేదో అమాంతంగా అరెస్టు చేస్తున్నామని పోలీసుల తరఫున ఇన్‌స్పెక్టర్ వివరించాడు. గురుశ్రీకి మామూలుగానే ఆశ్చర్యం కలిగింది. అయినా, అరెస్టు కారణం ఏమిటో లేదో కూడా అడగలేదు. పోలీసు ఆఫీసరే వినికిడించినట్లు చెప్పాడు, సుజాతను, చెరిచినందుకు, ఆమెను దారుణంగా రేప్ చేసి చంపినందుకు అని!

కేసు విచారణ ప్రారంభమైంది.

పాపన్నను పలు ప్రశ్నలు వేశారు.

సమాధానాలు చెప్పుకోవడం కష్టంగా ఉంటుంది గనక లాయర్‌కు వకాల్తా ఇచ్చుకోవలసిందన్నారు స్నేహితులు, సానుభూతిపరులు.

నాకు వకాల్తాదార్లు వద్దని పాపన్న బదులు చెప్పాడు.

కాని, కోర్టుకు దక్కిన సాక్ష్యాధారాల ముందు ఈ పాపన్న మాటలేం పనికి రాలేదు. 'సుజాత నా స్టూడెంటుగా నాకు తెలుసు. ఇతరు లనుకొనే బంధా లేమీ మా మధ్య లేవు. ఆమె మరణించినందుకు బాధ పడుతున్నాను. ఆ విధమైన దారుణానికి గురి అయినందుకు వ్యక్తంచేయలేనంత వేదన కలుగుతూంది. ఇక సాక్ష్యాలు, ఆధారాలు అంటూ కోర్టువారు సేకరించిన వాటి గురించి అసలు నాకు తెలియదు' అని ఆఖరి సారిగా చెప్పడం వలన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారు ఈ క్రింది విధంగా వక్కాణించారు.

"యువరానర్! ఈ బ్రహ్మచారి పాపన్న నిజంగా పేరుకు తగిన వాడు. ఈ సత్యాన్ని ఏనాటికైనా లోకం గుర్తిస్తుందని భయపడి కాబోలు 'గురుశ్రీ' అనే మారుపేరుతో కూడా వ్యవహరిస్తున్నాడు. ఆ పేరుతోనే పెద్ద కవిగా, రచయితగా చెలామణి అవుతూ వచ్చాడు. ఆ పేరు వద్దు పెట్టుకునే సుజాతతో స్నేహం చేశాడు. కామవాంఛ తీర్చుకోవాలని, వలలో వేసుకోవాలని చూశాడు. చివరికి విఫలమైంది. కామేచ్ఛ విజృంభించింది. మనిషి పశువుగా మారాడు. చివరికి ఆమెను బలవంతంగా చెరిచాడు. ఆ పశు ప్రయత్నంలో సుజాత ప్రాణాల్నే తీశాడు.

ఆ రోజు—అంటే ఆగస్టు 19వ తేది సాయంత్రం ఏడు గంటలకు కుమారి సుజాత ఈ గురుశ్రీ ఇంటికి సాహిత్యానికి సంబంధించిన సందేహాలను తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో వెళ్ళింది. ఇంట్లో గురుశ్రీ తప్ప మరెవరూ లేరు. అది అదను కూడా, యువరానర్! ఇంటి యజమాని వెంకట్రావు, అతని భార్య సుశీల తన పిల్లలతో కలిసి సినిమాకు వెళ్ళారు. కాబట్టి సమయం దొరికింది. గురుశ్రీ సుజాతను కోరరాని కోర్కె కోరాడు. ఆమె తిరస్కరించింది. ఆమెను ఒప్పించాలని మరో ప్లాన్ వేశాడు. తాను సినిమా రచయితగా మారినట్లు, నాయుడు కంబైన్స్ వారు తాము తీయబోయే ఇంకా పేరు పెట్టని సినిమాకు మాటల రచయితగా తను నియమించబడినట్లు చెప్పాడు. అదేమీ ఆమె చెవికెక్కలేదు. తను చెప్పింది యథార్థమని నమ్మించేందుకు ఆ నాయుడు కంబైన్స్ వారి నుండి వచ్చిన, ఈ సిరాతో వ్రాసిన జాబును చూపించాడు. సినీ రైటర్‌గా ఈ పలుకుబడి ఉపయోగించి సుజాతను కూడా ఆ సినిమాలో నటించేలా చేస్తానన్నాడు. సుజాత అందుకు కూడా అంగీకరించలేదు. చివరికి ఈ గురుశ్రీ సినిమాల్లో రేప్ సీనులో కనుపించే విలన్ లాగే ప్రవర్తించి, బలవంతంగా సుజాతను చెరిచాడు. తత్ఫలితంగా సుజాత స్పృహ కోల్పోయింది. అంతలో బయట రిక్షా ఆగిన చప్పుడయింది. గురుశ్రీ కంగారు పడ్డాడు. ఇంటి యజమాని వెంకట్రావు, అతని భార్య, పిల్లలు ఆ రిక్షాలోనుండి దిగారు. అంతలో స్పృహ వచ్చిన సుజాత దాహం, దాహం అని మూలిగింది. ఆ మాట విన్న గృహ యజమాని భార్య సుశీల ఈ ఆడగొంతు ఏమిటో, ఎవరో అని లోపలికి వచ్చి చూసింది.

లోపలికి ఎలా దూరగలిగింది? తలుపులు తీసి ఉన్నాయా? గురుశ్రీ బలవంతం చేస్తున్నప్పుడు సుజాత గట్టిగా కేకలు పెట్టలేదా? ఆ కేకలు ఎవరూ వినలేదా?—

ఇత్యాది ప్రశ్నలు శ్రీవారి మనస్సులో ఉదయించవచ్చు. కాని సమాధానాలు లేకపోలేదు, యువరానర్! సుజాత పెట్టిన కేకలు ఎవరికీ వినిపించలేదు. సుజాత నోరు నొక్కి, వశపరుచుకో గలిగాడు పాపన్న. ఇక కంగారుగా తలుపులు తీసి బయటికి పోయేంతలోనే ఈ సుశీల అతడికి ఎదురై లోనికి వచ్చింది. గురుశ్రీ మరింత కంగారుగా పరుగెత్తడం ఆమెకు విస్మయాన్ని కలిగించింది. చివరికి సుజాత పరిస్థితికి జాలిపడి నీళ్ళిచ్చింది.

గురుశ్రీ పారిపోతుండగా అతని దుశ్శాలువా గేటుకు తగిలి కింద పడిపోయింది. గృహ యజమాని వెంకట్రావు ఆ దుశ్శాలువాను తీసి భద్రపరిచాడు. అదే ఈ దుశ్శాలువా! అంతేకాదు, వెంకట్రావు భార్య సుశీల సుజాత పడి ఉన్న చోటుకు దగ్గరగానే పడి ఉన్న ఒక కాగితం తీసి భద్రపరిచింది. ఆ కాగితమే నాయుడు కంబైన్స్ వారు వ్రాసిన లేఖ.

మంచినీళ్ళు త్రాగిన సుజాత తన శక్తినంతా కూడదీసుకుని 'అమ్మా!' అని మూలిగింది. 'ఏమమ్మా, నిన్నిలా చేసింది ఎవరు?' అని సుజాతను సుశీల అడిగింది. సుజాత గురుశ్రీ పారిపోయిన గేటువైపు చూసింది. 'ఆ ద్రోహికి ఉరిశిక్ష వేయించండి' అని చెప్పి ప్రాణాలు విడిచింది.

ఆ శవాన్ని ఏం చేయాలో వెంకట్రావు దంపతులకు తోచలేదు. చివరికి గృహ యజమాని వెంకట్రావు దగ్గరలో ఉన్న టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి రిపోర్టు చేయడం, తక్షణమే పోలీసు వారు రావడం జరిగింది. పోలీసు ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు కథనం ప్రకారం..."

పాఠక మహాశయా! ఈ విధంగా కోర్టు సీనంతా మీ ముందుంచటానికి నాకు సిగ్గు కలుగుతూంది. నేను కొద్ది పాటి కథలు చెప్పేవాణ్ణయినప్పటికీ పోలీసు వారు చెప్పినంత క్రమబద్ధంగానూ, జడ్జి ముందు 'ఈ ముద్దాయికి కఠిన శిక్ష విధించండి, యువరానర్' అని అభ్యర్థించే సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదిరి గాను 'లా'ను విడమరిచి, విస్తరించి, ఏర్చి కూర్చి అల్లే నైపుణ్యం నాకు లేదు. అయితే, ఒక సంగతిమాత్రం మీకు దాచకుండా చెప్పగలను. కోర్టులో అబద్ధపు సాక్ష్యాలు, అకారణ నేరారోపణలు, నేర నిరూపణలు వంటి పెద్ద పెద్ద విషయాల జోలికి పోకుండా నాకు తెలిసిన నిజం చెబుతాను.

ఆ రోజు ఆదివారం. అంటే, ఆగస్టు 19వ తేది రాత్రి పన్నెండున్నర గంటలకి రెండవ ఆట సినిమా విడిచి పెట్టారు. మనోహర్ టాకీసులో ఎ సర్టిఫికేట్ ఇవ్వబడిన తెలుగు సినిమా 'గీత' ఆడుతూంది. ఆ సినిమా చూసి బయటపడిన సుజాత అతి తక్కువ ధరకు బేరమాడిన రిక్షా ఎక్కి ఇంటికి వస్తూంది. రిక్షా మోతీమహల్ సందులో మలుపు దగ్గర ఆగిపోయింది. ఎవరో నలుగురు యువకులు రిక్షాను చుట్టుముట్టారు. సుజాత అలవాటుగా ఇంగ్లీషుతో తిట్టింది. యువకులు ఆనందంగా తెలుగులో అసభ్యంగా తిట్టారు. కుమారి సుజాత కాలిచెప్పు తీసింది. మొదటి యువకుడు హుషారుగా జాకెట్ పైకి తన చెయ్యి విసిరాడు. రెండవ యువకుడు సుజాత రిక్షా దిగడంలో సహకరిస్తూ చేయి అందించాడు. మూడవ యువకుడు ముద్దు పెట్టు కున్నాడు. నాలుగవ యువకుడు కౌగిలించి వదిలాడు.

సుజాత అరిచింది.

### దివ్యాత్మలు

మానవులందరి ఆత్మలు శాశ్వతమైనవే, వాటికి మరణం లేదు. కాని, సద్బుద్ధి ఆత్మలు మరణాన్ని జయించడమేగాక, దివ్యత్వాన్ని కూడా పొందుతవి.

—సోక్రటీస్

### వేదాంతం

భూత భవిష్యత్తులపై తత్త్వ జిజ్ఞాస విజయం పొందుతుంది. వర్తమానం తత్త్వ జిజ్ఞాసపై విజయం సాధిస్తూ ఉంటుంది.

—రోచ్ ఫొకాల్ట్

---

రిక్షా వాడు పరుగు తీశాడు.

సుజాత నోరు మూత పడింది.

కొద్ది నిమిషాల్లో కాళ్ళూ చేతులూ కొట్టుకోవడం ఆగాయి. ఇంకొన్ని క్షణాల్లో సుజాత ఖరీదైన షిఫాన్ చీర చినిగింది, లోనెక్ జాకెట్ పిగిలింది.

మల్లెపూలు రాలాయి.

కన్నీళ్ళు కూడా రాలే ఉంటాయి.

లోకం మామూలుగానే ఇదంతా ఏమీ పట్టించుకోలేదు.

మహానగరాలలోని నాగరికతా విశేషమిది!

అసలు సంగతి ఇది —

అందుచేత —

సుజాత కన్నెవయసులోనే తన సుందర స్వప్నాలను ఆ విధంగా అనుభవంలోకి తెచ్చుకుంది. తన అందమైన జీవిత మకరందాన్ని ఆ సమయంలో వ్యర్థంగా ఒలకబోసుకుంది. నిర్దయగా వంచించబడింది.

అయినా, ప్రియ మిత్రులారా! సుజాత శీలం పోగొట్టుకున్న దుస్థితికి నేనేమీ బాధపడటం లేదు. ఆమె మరణానికి నేనేమీ వ్యథ చెందటం లేదు. కాని, ఈ నిజాన్ని వింటున్న మీరు కోర్టుకు పోగలరా? కాబోయే రచయితలు, దేశాన్ని పరిరక్షించే దక్షులు ఈ నలుగురు యువరత్నాలు తమ చీకటి కార్యాల్ని చిత్తశుద్ధితో విపులీకరించగలరా?

సుజాత కాలి బూడిదయింది; లేదా మట్టిపాలయింది.

గురుశ్రీ శిక్షను అనుభవిస్తున్నాడు.

కాని, ఆ నలుగురు ఎక్కడున్నారో మాత్రం నాకు తెలియదు. ★